ప్రజాశక్తి

మంగళవారం 7 జనవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మంచానికే పరిమితమయ్యారా !

మచిలీపట్నంలో సర్వే చేస్తున్న అధికారులు

- వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ అవుతున్న పింఛన్ల సర్వే
- కృష్ణాజిల్లాలో 1097 పింఛన్లు
- నెలకు రూ.1.64 కోట్లు పంపిణీ
- సదరం ప్రామాణికంగా పరిశీలన
- సర్వేకు మూడు బృందాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఎన్‌టిఆర్ భరోసా పథకంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిఫార్సుతో పింఛన్ల వడపోత మొదలైంది. ఈ శాఖ సిఫార్సులతో కృష్ణాజిల్లాలో 1097 మంది నెలకు రూ.15 వేలు పింఛను అందుకుంటున్నారు. వీరికి నెలకు రూ. 1 కోటి 64 లక్షల 55 వేలు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. భోగస్ లబ్ధిదారులున్నారనే పేరుతో ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోంది. తాజాగా వీరి ఆనారోగ్య సమస్యలపై నిపుణులైన వైద్య బృందాలు క్షేత్రస్తాయిలో సోమవారం నుంచి తొలుత జిల్లా కేంద్రం మచిలీపట్నంలో సర్వే మొదలెట్టాయి. గుంటూరు వైద్య కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు స్పెషాలీటీ వైద్యులు, విజయవాడ, మచిలీపట్నం జిజిహెచ్ ఆసుపత్రులకు చెందిన మరో ఆరుగురిని మూడు బృందాలుగా ఏర్పాటు చేశారు. జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ (మిగతా 2లో)

విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి

... వార్త 5లో

పుదుచ్చేరి సిఎంకు సత్కారం

... వార్త 5లో

పాదయాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

పుస్తకాలు చదవండి... విజ్ఞానాన్ని పెంచుకోండి

- విజయవాడలో పుస్తక ప్రియుల పాదయాత్ర
- పుస్తక పఠనంతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం : కందుల దుర్గేష్

వార్త 8లో

మోపిదేవిలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత

కార్పొరేట్‌కు ధీటుగా కంప్యూటర్ విద్య

- బిసి రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ల్యాబ్‌లు ప్రారంభం
- మంత్రి సవిత

ప్రజాశక్తి-మోపిదేవి

కార్పొరేట్‌కు ధీటుగా బిసి రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. మోపిదేవి ఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో 107 రెసిడెన్షియల్ స్కూళ్లు ఉన్నాయన్నారు. వాటిలో మొదటి విడతగా 25 ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఒక్కో ల్యాబ్‌ను రూ.25 లక్షలతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కంప్యూటర్ ల్యాబ్‌లో 25 కంప్యూటర్లతో పాటు ప్రింటర్, జెరాక్స్ మిషన్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరో 22 రెసిడెన్షియల్ స్కూళ్లల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. బిసి విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురాడానికి సిఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకుని టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

క్రీడలతో భవిష్యత్తుకు భరోసా

క్రీడలతో కేవలం శారీరక, మానసిక ఉల్లాసమే కాకుండా భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని మంత్రి సవిత తెలిపారు. మోపిదేవి ఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో జరుగుతున్న బీసీ (మిగతా 2లో)

బియ్యం మాయం కేసులో పోలీస్ కస్టడీకి నిందితులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధకు చెందిన బందరు పొట్లపాలెంలోని గోదాములో పౌర సరఫరాల సంస్థ బియ్యం మాయం కేసులో రిమాండ్‌లోని ముగ్గురు నిందితులను ఒక రోజు పోలీస్ కస్టడీకి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ కోర్టు సోమవారం అనుమతించింది. ఈ కేసులో మానసతేజ, లారీ డ్రైవర్ మంగారావు, రైస్ మిల్లు నిర్వాహకులు బొర్రా ఆంజనేయులుకు కోర్టు 12 రోజుల రిమాండ్ విధించింది. విచారణలో భాగంగా రిమాండ్‌లోని నిందితులను కస్టడీకి కోరుతూ పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు. పౌర సరఫరాల సంస్థ అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ కోటిరెడ్డికి జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ముందస్తు బెయిల్ పిటీషన్ విచారణను హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- నిబంధనల అమలుకు ప్రత్యేక బృందాలు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కోడి పందేల నిషేధంపై రూపొందించిన (మిగతా 2లో)

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

మొదటిపేజీ తరువాయి

కార్పొరేట్‌కు ధీటుగా కంప్యూటర్ విద్య

రెసిడెన్షియల్ స్కూళ్ల జోనల్-2 క్రీడా పోటీలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి తిలకించారు. పెద్దాపురం, కరప టీమ్ మధ్య కబడ్డీ సెమీ ఫైనల్ పోటీని మంత్రి ప్రారంభించారు. అనంతరం క్రీడా పోటీలకు తరలొచ్చిన తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా క్రీడాకారులను మంత్రి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదని, క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్‌లో గెలుపొందిన వారికి ట్రోఫీలను మంత్రి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్ల కార్యదర్శి కృష్ణమోహన్, ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందేలను నిషేధించడం జరిగిందన్నారు. కోడి పందేలను నివారించేందుకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలని అన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14 నుంచి 31వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు జరగనున్నాయని తెలిపారు. పక్షోత్సవాల సందర్భంగా చర్చలు, నిపుణులతో ఇంటర్వ్యూలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎం.హనుమంతరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సర్వే బృందాలు

మంచానికే పరిమితమయ్యారా!

జయకుమార్ పర్యవేక్షణలో బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. ఒక్కో బృందం ప్రతి రోజు నిర్ధేశించిన సంఖ్యలో 15 నుంచి 18 మంది లబ్ధిదారుల సర్వేను నిర్వహించి ఫిబ్రవరి 18వ తేదీ నాటికి పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి అందించాలి. సర్వేలో భాగంగా బృందాలు అనారోగ్యంతో బాధపడుతూ పింఛను అందుకుంటున్నవారి ఇళ్లకు వెళ్లిసర్వే నిర్వహిస్తున్నాయి. బందరు నగరపాలక సంస్థ సర్కిల్‌పేటలో ఒకే ఇంటిలో పక్షవాతంతో బాధపడుతూ పింఛను అందుకుంటున్న ఇద్దరు బాధిత లబ్ధిదారులు కొల్లిపర కిరణ్‌కుమార్, కొల్లిపర అనుపమలను ఈ బృందాలు పరిశీలించాయి. పక్షవాతం, ఇతర అనారోగ్య సమస్యలతో లబ్ధిదారుడు మంచానికే పరిమితమయ్యారా? సదరంలో ధ్రువీకరించిన ఆరోగ్య సమస్యలు లబ్ధిదారుడు ఎదుర్కొంటున్నారా? అనేది ప్రధానంగా ఈ బృందాలు పరిశీలిస్తున్నాయి. ఈ క్రమంలో కొందరికి ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

త్వరలో వికలాంగ పింఛన్లు సర్వే

నెలనెలా జిల్లాలో 33 వేల మంది వికలాంగులకు ఒకొక్కరికి రూ. 6 వేలు చొప్పున నెలకు రూ. 19 కోట్ల 80 లక్షలు ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ పింఛన్లను సైతం త్వరలో సర్వే నిర్వహించడానికి సన్నద్ధం అవుతోంది. దీనిలో భాగంగా ఇప్పటికే ఈ పింఛన్ల సర్వేపై గ్రామ, వార్డు సచివాలయాలకు సమాచారం అందించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హత లేని వారికి అనేక మందికి వికలాంగ, ఆరోగ్య పింఛన్లు మంజూరయ్యాయనే ఫిర్యాదులు వచ్చాయనే కారణాన్ని చూపుతూ ప్రభుత్వం ఈ సర్వేకు పూనుకుంది. ఈ నేపథ్యంలో వికలాంగ, ఆరోగ్య పింఛన్లలో కోత పడుతుందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమ నాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి 120 అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఆర్‌డీవోలు, తహసీల్దార్లు మరింత క్రియాశీలంగా పనిచేయాలన్నారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమస్యలను పరిష్కరించాలన్నారు.

విఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ 3, ఎస్టేట్ 1, అడ్మినిస్ట్రేషన్ 1, పట్టణ ప్రణాళిక విభాగం 5 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రణాళికాబద్ధంగా క్రీడాభివృద్ధి

శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా శాప్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో శాప్ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించేలా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. ఎపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడమే సిఎం చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా సమిష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.

రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎస్ఈఈడీఏపీ), డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి మండలానికి ఇద్దరు రిసోర్స్ పర్సన్లను రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్లకు స్థిరమైన వేతనం కాకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. 2024 నవంబర్ 1 నాటికి 21-30 ఏళ్ల నిండి, డిగ్రీ చదువుకున్న యువతీ యువకులు రిసోర్స్ పర్సన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటంతో పాటు ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లేదా నేచరల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాల్లో అనుభవమున్న వారికి, స్థానిక మండలాల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులు https://forms.gle/34TwTSQV8iSUMV8P6 లింక్ ద్వారా ఈ నెల 8వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8019099919 నెంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.

అక్రమాలు... భూముల అక్రమణలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వరదలకు ముంపుకు గురైన పంట నష్ట పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు జరిగాయని, జలవనరులశాఖ భూముల ఆక్రమణల తొలగింపులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారక వేధిక (మీ కోసం)లో పలువురు వినతులు సమర్పించారు. కృష్ణానది వరదలకు తోట్లవల్లూరు మండలం రొయ్యూరు, వల్లూరుపాలెం, నార్త్‌వల్లూరు, సౌత్‌వల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, ఐలూరు, పాములలంక లంక గ్రామాల్లో ముంపుకు గురయిన పంటల నష్టపరిహారం చెల్లింపులో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు బినామీ రైతుల పేరుతో రూ. 1.50 కోట్లు అక్రమాలకు పాల్పడ్డారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఘంటసాల మండలం పాపవినాశనంలో జనసేన నాయకుడు గ్రామస్తులు పశువులు మేపుకునే జలవనరులశాఖ కెఇబి కెనాల్‌కు చెందిన మూడు ఎకరాల భూమిని ఆక్రమించారని, ఈ అక్రమణ తొలగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదని ఆ గ్రామానికి చెందిన బుర్రె పిచ్చియ్య, కుంపటి నాగేంద్రబాబులు వినతిపత్రం అందించారు. కౌతవరం మత్స్యకార సొసైటీ హెచ్ 53లో రూ. 24 లక్షలు నిధులకు సొసైటీ పాలకవర్గం లెక్కలు చెప్పడం లేదని, పాలకవర్గం గడువు ముగిసి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినా పాత పాలకవర్గమే పెత్తనం చేస్తోందని ఆ సొసైటీకి చెందిన మద్దాల రంగారావు, నాగవెంకటేశ్వరరావు, కొండలు వినతిపత్రం అందించారు. వెంటనే సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బందరు మండలం పొట్లపాలెం సర్వే నంబర్ 85-2లోని 40 ఎకరాల షరతులగల పట్టా భూములను భూముల రీ సర్వే తర్వాత ల్యాండ్ పార్శిల్ మ్యాప్ 488 గా మార్పు చేసి 22 ఏలో చేర్చారని, 2024 నవంబర్ నుంచి రిజిస్ట్రేషన్‌లు నిలిపివేశారనిచిలంకుర్తి వెంకటస్వామి, వేణు బండారమ్మలు కలెక్టర్‌కు తెలిపారు. తమ భూములను నిషేదిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని కోరారు. వృద్ధాప్యంతో బాధపడుతున్న తమను తమ కోడలు ఇంట్లో తోలేసిందని, ఆమె నుంచి తమ ఇంటిని తిరిగి తమకు ఇప్పగించాలని గుడివాడ రాజేంద్రనర్‌కు చెందిన అల్లాడ నాంచారయ్య, ఆయన భార్య శ్రీదుర్గలు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

సిపిఎం అభిమాని మౌలాలి కన్నుమూత

ప్రజాశక్తి-విజయవాడ: మొగల్‌రాజపురానికి చెందినా సిపిఎం అభిమాని షేక్ మౌలాలి (77) ఆదివారం అర్ధరాత్రి కన్నుమూశారు. మౌలాలి కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మౌలాలి భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, టిడిపి డివిజన్ అధ్యక్షులు గంగాధర్, సిపిఐ(ఎంఎల్) నాయకులతో పాటు సిపిఎం నగర నాయకులు మురహరి, కెవిపిఎస్ నాయకులు జి.నటరాజ్, సత్యనారాయణ(చిన్నా), డొక్కు రంగారావు, షకీలా తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్‌ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26-01-2025 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 790.19 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 80088 12798

దస్తావేజులు పోయినవి

జి కొండూరు మండలం గురాజుపాలెం గ్రామానికి చెందిన తమటం శ్రీలక్ష్మి w/o దేవరకొండ యదువంశి. నాకు జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలో య.1.40 సెంట్లుపొలం ఉన్నది. దానికి సంబంధించి, Doc .No.3263/2020 లింక్ డాక్యుమెంట్ నెంబర్1750/1990. జిరాక్స్ నిమిత్తం గురాజుపాలెం నుండి మైలవరం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయాయి. ఎంత వెతుకునో దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల, లేదా ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న ఈ చిరునామాకు తెలుపగలరు.

మైలవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,
సీఈవో. షేక్ ఫరీద్.
సెల్ నెంబర్.9100267773.

IN THE COURT OF THE HON'BLE
IX ADDL. DISTRICT JUDGE, KRISHNA
AT MACHILIPATNAM
E.P. No. 31/2019 in O.S. No. 41/2016

Between :
Kodhati Venkata Subrahmanyam ..... D.Hr
Vs
Sri Anitha Constructions Contractors And Developers, Rep.by Ungarala Vinod kumar ..... J.Dr

To,
J.Dr : Sri Anitha Constructions Contractors And Developers, Rep.by Ungarala Vinod kumar, S/o Hemachandran, R/o. Opp. Gowtham School, Parasupeta, Machilipatnam.

పై నెంబరున జెడిఆర్‌కు నోటీసులు అమలు నిమిత్తం ది. 30-01-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట J.Dr అయిన మీరు నేరుగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

మచిలీపట్నం.
ది. 06-01-2025

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
D.Hr తరపున న్యాయవాది
మచిలీపట్నం.
సెల్ నెం : 9346422969

మంత్రి పార్థసారథిపై టిడిపి నాయకుల ఆగ్రహం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను మంత్రి కొలుసు పార్థసారథి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నారంటూ టిడిపి నాయకులు ఫైర్ అయ్యారు. సోమవారం గన్నవరంలోని టీడీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం, చిన్నా, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల వెంకట గోపాల కష్ణారావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమా, బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరులకు నూజివీడు తెలుగుదేశం ఎమ్మెల్యే, మంత్రి పార్థసారథి కార్యాలయంలో ఏమి పని..? అని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తల పై దాడులు చేసి, అక్రమ కేసులు పెట్టిన వారితో నూజివీడు ఎమ్మెల్యే సత్సబంధాలు ఎందుకు పెట్టుకుంటున్నారని, కాంట్రాక్టులు ఎందుకు ఇస్తున్నారని నిలదీశారు. నూజివీడు నియోజక వర్గం ముసునూరు మండలం చినబోయిన పల్లి క్వారి బిల్లులు చూపించి తిరువూరు నియోజకవర్గం కొండ పరవ నుండి అక్రమంగా గ్రావెల్ ను ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివిధ ప్రాంతాలకు తరలించి అమ్మడం నిజం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు వంశి, కొడాలి నాని లారీలను రంగులు మారుస్తూ అక్రమ క్వారీలకు తిప్పుతున్నారని, ఈ లారీలను రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తే మంత్రి పార్థసారథి కార్యాలయం నుండి ఫోన్ చేసి వదిలేయాలని అదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు , పుట్టా సురేష్ గండేపూడి నితీష్ కుమార్ , ముక్కపాటి చైతన్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ జయదేవ్

ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వైద్యశాలకు చికిత్స కొరకు వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలందించాలని ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ అన్నారు. సోమవారం వైద్యశాల అభివద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వైద్యశాల అభివద్ధికి చేపట్టవలసిన అంశాలపై చర్చించారు. వైద్యశాలలో నూతన ఎక్సరే మి షన్, ఇతర పరికరాలు, టెక్నీషియన్ ఏర్పాటు గురించి ఉన్నతాధి కారులకు తెలియచేయాలని కమిటీ సమావేశంలో తీర్మానించారు. వైద్యశాలకు అవసరమైన జనరేటర్ ఏ ర్పాటు చేసేందుకు దాత ముందుకు వచ్చారని, అదేవిదంగా మిగిలిన పరికరాలు అందచేసే దాతలు ముందుకు రావాలన్నారు. వైద్యశాల సూపరింటెండెంట్ మురళీ, ఎం పీడీవో శేషగిరిరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గన్నవరం వైసిపి పట్టణ అధ్యక్ష పదవికి రంగారావు రాజీనామా

ప్రజాశక్తి-గన్నవరం : వైసిపి గన్నవరం పట్టణ అధ్యక్ష పదవికి తిరివీధి రంగారావు సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మండల పార్టీ కి పంపినట్లు తెలిపారు.తనకు గల వ్యక్తిగత కారణముల వలన పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి, వైసిపి సభ్యత్వానికి పూర్తిగా రాజీనామా చేస్తున్నట్లు వివరించారు.

పిహెచ్‌సిలో మౌలిక వసతుల కల్పనకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్య, రహదారులు భవనాలు శాఖల అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పన, సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీలలో అధిక మొత్తంలో డెలివరీలు జరిగేలా చూడాలన్నారు. కాలం చెల్లిన మందులను (డ్రగ్స్) గుర్తించి విడిగా నిర్వహిస్తూ రిజిస్టర్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బయోమెడికల్ వ్యర్థాల సేకరణకు రంగు కవర్లు కలిగిన చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్టిక్ సెలక్షన్ కమిటీ స్థాయిలో భర్తీ చేయగలిగే ఖాళీ పోస్టులను గుర్తించి వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వెంటనే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, నేషనల్ హెల్త్ మిషన్ నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ముద్రించిన 2025 టేబుల్ క్యాలెండర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం ఆమె ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కృష్ణాజిల్లా అధ్యక్షులు జి.గోపీచంద్ ,కార్యదర్శి వి. లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రవణ్ కుమార్, సంఘ నాయకులు అవినాష్, సాయి తేజ పాల్గొన్నారు.

సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : సాగునీటి సమస్యల పరిష్కారానికి నీటి సంఘాల అధ్యక్షులు సమిష్టిగా కషి చేయాలని తూర్పు కష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కోడూరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద జేఈ విజయ్ కుమార్ అధ్యక్షతన కోడూరు డిసీ పరిధిలోని సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో సాగునీటి ఎద్దడి లేకుండా తగు ప్రణాళిక రచించి,అవసరమైన పనులను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ డిఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ డి ఇ బాబు నాయక్ ,జేఈ కరీంమ్ డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, సాగునీటి సంఘ అధ్యక్షులు ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి :ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ తదితర మహనీయుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలనీ, ఉన్నత విద్యావంతులు కావటంతో పాటు మానవతావాదులుగా ఎదగాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. హైదరాబాద్ లో స్థిరపడి వ్యాపారవేత్త, చల్లపల్లికి చెందిన రామిశెట్టి ఫణికష్ణ ఆర్థిక సహకారంతో చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 413 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు దాచుకునే ఫోల్డర్స్ పంపిణీ, వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కషి చేస్తే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చనీ, ఎదిగిన తర్వాత మూలాలు మర్చిపోరాదని తెలిపారు. మందలో ఒకడిలా కాకుండా వందలో ఒకడిలా ఉండాలన్న స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఉపాధి కోసం విద్య కాకుండా విద్య ద్వారా జ్ఞానం, వినయం రావాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నన్నయ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఎం.ముత్యాలనాయుడు, యువనేత మండలి వెంకట్రామ్, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎమ్యీవో పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలని నియోజకవర్గ యువ నాయకులు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండల వెంకట్రావు కోరారు. సోమవారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో చల్లపల్లికి చెందిన తాపీ మేస్త్రి కీర్తిశేషులు రామిశెట్టి ప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వ్యాపారవేత్త రామిశెట్టి పణి కృష్ణ ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జడ్పీ హైస్కూల్ వేకనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు 300 మందికి జిప్పు ఫోల్డర్స్ పంపిణీ కార్యక్రమం వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ ఫోల్డర్స్ పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ

ఇద్దరు మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు అస్వస్థత

- ఆస్పత్రికి తరలింపు, డిశ్చార్జ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలలో ఇరువురు మహిళా అభ్యర్థులు అస్వస్థతకు గురికాగా వెంటనే ఆస్పత్రికి తరలించి వైద్యం అందించినట్లు ఎస్పి గంగాధరరావు తెలిపారు. వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడుకు చెందిన చింతల రమ్య, కృష్ణా జిల్లా, తోట్లవల్లూరుకు చెందిన జువ్వనపూడి గీతాలు 1600 మీటర్ల రన్నింగ్‌లో భాగంగా 3వ రౌండ్ పరుగెడుతున్న సమయంలో అస్వస్థతకులోనుకాగా వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇద్దరి ఆరోగ్యం మెరుగై ఆసుపత్రి నుండి డిచార్జ్ అయినట్లు తెలిపారు. ఎవరైతే కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి ఆరోగ్య స్థితిగతులను ఆధారంగా చేసుకుని టెస్టులకు హాజరవ్వాలన్నారు. ఎవరైనా అభ్యర్థులు ఆరోగ్య సమస్యల కారణంగా కాల్‌లెటర్ లో తెలిపిన తేదీన దేహదారుఢ్య పరీక్షలలో పాల్గొనలేకపోతే అలాంటి వారు విన్నవించుకొని తదుపరి తేదీ మార్చుకొనుటకు అనుమతి పొందే అవకాశం ఉందన్నారు. అలాగే అభ్యర్థులు తమ శరీరం డిహైడ్రేషన్కు గురికాకుండా అరటిపళ్లు లేదా గ్లూకోస్, ఓఆర్ఎస్ ఇతర హెల్త్ డ్రింక్స్ తగినంత సేవించాలన్నారు.

మెరైన్ ఎస్ఐగా పూర్ణమాధురి బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని పాలకాయతిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా టి.పూర్ణ మాధూరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాలకాయతిప్ప కరకట్ట వద్ద ఉన్న చెక్ పోస్ట్‌ను, బీచ్ ను సందర్శించి పర్యాటకులకు అనుకోకుండా జరిగే ప్రమాదాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి అవగాహన కల్పించారు.

అన్నసమారాధన

అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -పెడన : పెడన గ్రామ దేవతైన పైడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలను పుర స్కరించుకుని ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో తిక్కి శెట్టి వీర వెంకట మోహన్ రావు ఆధ్వర్యంలో 17వేలకు పైగా భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంతో పాటు రూరల్ ప్రాంతాలైన కొంకేపూడి, నడుపూరు, తోటముల, కట్లపల్లి, బల్లిపర్రు గ్రామాలతో పాటు గూడూరు మండలంలోని పోసినవారిపాలెం, పిండివారిపాలెం, కప్పలదొడ్డి, ఆకులమన్నాడు గ్రామాల నుంచి భక్తులు అమ్మ వారి అన్న ప్రసా దానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా చర్యలు చేపట్టామని ఆలయ ఈవో తెలిపారు.

మూడో రోజుకు నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : సంపూర్ణ విశ్వాసంతో తన జీవితాన్ని దేవుని సేవలో కొనసాగిన ధన్యజీవి బ్రదర్ జోసఫ్ తంబి అని రెవ ఫాదర్ కోల విజయ్ రాజ్ అన్నారు. ఈ నెల 13,14,15 తేదీ లలో పెద్ద ఆవుటపల్లి తంబి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న నవదిన ప్రార్థనలు 3వ రోజు అయిన సోమవారం కల్దరారో నగర్ వాసులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయ రాజు మాట్లాడుతూ బ్రదర్ జోసఫ్ తంబి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు, కన్యా స్త్రీలు,సంఘ పెద్దలు పాల్గొన్నారు.



జగన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, దేవినేని అవినాష్

జగన్‌ను కలిసిన వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వెలంపల్లి జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జగన్‌ను కలిసిన వారిలో ఎంఎల్‌సి ఎం.డి.రుహుల్లా, జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్,, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సావి గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 90 సంవత్సరాల నైపుణ్యాన్ని ప్రాతిపదికగా తీసుకొని, సావి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను విజయవాడ బందర్ రోడ్‌లో ప్రారంభించినట్లు సంస్థ పార్టనర్ సూరజ్ జైన్ తెలిపారు. సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము కేవలం ఆభరణాలు మాత్రమే కాకుండా, సొగసును, వ్యక్తిగతను ప్రతిబింబించే ఆభరణాలను అందిస్తున్నా మన్నారు. ప్రత్యేక ఆభరణాల తయారీ నుండి వారసత్వ ఆభరణాల పునరుద్ధరణ వరకు, తమ సేవలు ప్రతి అవసరాన్ని తీర్చగల వన్నా రు. వధూవరుల కోసం ప్రత్యేక డిజైన్స్ ఉన్నాయన్నారు. సమ కాలీన డిజైన్లు, శాశ్వత క్లాసిక్స్, నేటి ఆధునిక కస్టమర్ల సుకు మార మైన అభిరుచులను తీర్చడంలో సావీ విశిష్టతను ప్రదర్శిస్తుందని స్థాప కులు ప్రవీణ కుమార్, సుశీలకుమార్, సంజయ్ కుమా ర్, రుణికి జైన్, నూరజ్ జైన్, విటిన్ జైన్, వీరెన్ జైన్, మెహుల్ జైన్ తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో కెబిఎన్ ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి, సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ తమ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొత్తం 21 మంది రూ.3.44 లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపికయ్యారన్నారు.

బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ పిడిఎస్ బియ్యం రవాణాను అడ్డుకోవాలంటూ మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో సోమవారం జనవాణి కార్యక్రమంలో జనసేన నాయకులు షౌకత్ అలీ, ఇతర నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా షౌకత్ అలీ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గతంలో స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ శైలజ, వత్సవాయి మండలం ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శం లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - తిరువూరు : నేటితరం కమ్యూనిస్టులకు మాచిబోయిన లక్ష్మీ నారాయణ ఆదర్శప్రాయుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు పేర్కొన్నారు. 90 సంవత్సరాల వయసులో కూడా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా 25వ మహాసభలు తిరువూరులో ఆదివారం ముగిసిన విషయం తెలిసింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ స్ఫూర్తిని, త్యాగాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం మహాసభ వేదికపై వివరించారు. 1955లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న లక్ష్మీనారాయణ 1964లో పార్టీ చీలిక అనంతరం సిపిఎంలో నేటి వరకు సభ్యుడిగా కొనసాగుతున్నారని తెలిపారు. తిరువూరు పట్టణంలోని చీరాల సెంటర్లో సోడాలు, కూల్‌డ్రింక్స్ షాపు నిర్వహిస్తూ ఆరుగురు కుమార్తెలను, ఐదుగురు కుమారులను పోషిస్తూ పార్టీ నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. చిరు వ్యాపారైన లక్ష్మీ నారాయణ 2013 మే నెలలో నిర్వహించిన సుందరయ్య శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీకి రూ.50 వేలు పిక్స్‌డ్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీని పార్టీ నిధిగా కింద జమవుతుందన్నారు. 2015లో సిపిఎం తిరువూరు డివిజన్ కార్యాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసి పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను సాటి చెప్పారని వెంకటరత్నం తెలిపారు. సోడాలు, కూల్ డ్రింక్స్ విక్రయిస్తూ ఇంత మొత్తంలో పార్టీకి విరాళం ఇవ్వటం త్యాగంతో కూడుకుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే కాలనీ ఇళ్లు మాకొద్దని చెప్పి కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే తన ఐదుగురు కుమారులతో ఇళ్ల నిర్మాణం చేయించారని తెలుపుతూ ప్రభుత్వం సొమ్మును లేదా రాయితీని దొడ్డిదారిన ఎలా చేజిక్కించుకోవాలని ఎంతోమంది ఎంపర్లాడుతున్న ఈరోజుల్లో మాకు ప్రభుత్వం సహాయం అవసరం లేదని లక్ష్మీనారాయణ తిరస్కరించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బి.ఆర్.తులసీరావు, వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, దోనేపూడి కాశీనాథ్, ఎన్.హెచ్. శ్రీనివాసరావు, పగడాల వీరాంజనేయులు, కోట కళ్యాణ్, డి.సత్యబాబు, కె.శ్రీదేవి, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఎస్.నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న వి.శ్రీనివాసరావు, తులసీరావు, వై.వెంకటేశ్వరరావు, బాబూరావు, కాశీనాథ్, తదితరులు

అపాయింట్మెంట్ ఆఫ్ వన్‌మెన్ కమిషన్‌కు వ్యతిరేకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన అపాయింట్మెంట్ ఆఫ్ వన్ మెన్ కమిషన్, కండక్ట్ ఆఫ్ సోషల్ ఆడిట్ జివోలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. గురునానక్ కాలనీలోని అఖిలభారత మాల సంఘాల జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవి శ్రీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ తీసుకువస్తున్న జీవోలపై మండిపడ్డారు. రాజ్యాంగంలో ఏర్పాటు చేసిన రిజర్వేషన్‌పై ఎంక్వైరీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని చెప్పారు. అపాయింట్మెంట్ ఆఫ్ వన్ మెన్ కమిషన్, కండక్టర్ సోషల్ ఆడిట్ జీవోలను ఆయన వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 11 కింద కమిషన్‌ను ఏర్పాటు చేసిందని దీనికి చట్టబద్ధత లేదని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళుతూ వన్‌మెన్ కమిషన్ ఏర్పాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నియామకం చెల్లదని హైకోర్టులో రిట్ ఫైల్ చేశామని చెప్పారు. ఆర్‌ఆర్ మిశ్రా వెంటనే ఈ ఎంక్వయిరీ నుండి తప్పుకోవాలని అయన డిమాండ్ చేశారు. కండక్ట్ ఆఫ్ సోషల్ ఆడిట్ చేసిన డేటా మొత్తం తప్పుల తడకగా ఉందని స్పష్టం చేశారు. మాల సామాజిక వర్గాన్ని మాదిగ సామాజిక వర్గంగా, ఇతర సామాజిక వర్గాలుగా చూపిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్ టు డోర్ వెళ్లి కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ గుర్రం రామారావు, జేఏసీ అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరి, దారా దుర్గాప్రసాద్, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కిశోరి వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం రూరల్, అర్బన్ పరిధిలోని 21 సచివాలయంలోని ఏఎన్ఎం ఎంఎస్‌కె వెల్ఫేర్ అసిస్టెంట్ స్కూల్ టీచర్, ఏడబ్ల్యుడబ్ల్యులకు కిశోరి వికాసంపై వర్క్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఒ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి పాలడుగు జ్యోత్స్న, ఎంపిడిఒ, ఎపిఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఎంఇఒ, టాటా ట్రస్ట్ ఎంహెచ్‌ఎం, ఐసిపిఎస్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యూనిసెఫ్, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జిఒల సహకారంతో కిశోర వికాస్ కార్యక్రమాన్ని పున : ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 11-18 సంవత్సరాల బాలికలలో విద్యా ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబన మెరుగు పరచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. క్రాంతి కాన్వెంట్ విద్యార్థులు ఆత్మరక్షణ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.రమాదేవి సిహెచ్.మాధవి ఎస్‌కె.జాహేదా బేగం పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎల్‌విపిఇలో విజయవంతంగా ప్లాక్ బ్రాకీథెరపీ చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కంటి కేన్సర్ సంరక్షణలో విప్లవాత్మకంగా పేర్కొనే ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి ప్లాక్ బ్రాకీథెరపీ ప్రక్రియను విజయవాడలోని ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు విజయవంతంగా చేశారు. ఈ మేరకు కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వీపీఈఐ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనసూవ గంగూలీ కపూర్, ఆమె మల్టీ డిసిప్లినరీ బృందం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఒక చారిత్రాత్మక మైలురాయిగా ఇది ఒక వినూత్న ఆవిష్కరణగా చెప్పారు. కంటి కాన్సరు చికిత్సలో ప్లాక్ బ్రాకీథెరపీ ఒక అత్యాధునిక ప్రక్రియ అన్నారు. చిన్న లేదా మధ్యస్థ పరిమాణ ఇంట్రాఆక్యులర్ ట్యూమర్లలో కంటిగోళం ఉద్ధరణ లేదా లేజర్ ఫొటోకాగ్యులేషన్ లేదా దైహిక చికిత్సలవంటి మొదటి-శ్రేణి చికిత్సలు నిరూపయోగ కరమైనప్పుడు రెటినోబ్లాస్టోమా రిఫ్రాక్టరీ కేసుల్లో దీనిని తరచుగా ఉపయోగిస్తారని తెలిపారు. 2020 సంవత్సరంలో మొదలుపెట్టి, మౌలిక సదుపాయాలు, జట్టు అభివృద్ధితో కూడిన, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ (ఎఇఆర్‌బి)కు అనుగుణంగా ఒక నాలుగు సంవత్సరాలపాటు రూపొందించిన ప్రక్రియను అనుసరించడం ద్వారా ఈ పద్ధతిని నిర్వహించడానికి సాధ్యమైందన్నారు. స్థానిక రేడియేషన్ ఆంకాలజిస్టులు విజయవాడ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ టి.క్రాంతికుమార్, మణిపాల్ హాస్పిటల్‌కి చెందిన డాక్టర్ రామకృష్ణ.వి, రేడియేషన్ ఫిజిసిస్ట్ సురేష్ తమ సహకారాన్ని అందించారన్నారు. హైదరాబాద్ అపోలో కేన్సర్ హాస్పిటల్‌లో రేడియేషన్ ఫిజిసిస్ట్ పద్మ గణేశన్, డైరెక్టర్, సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ దంపతులు విచ్చేశారు. వీరికి డిప్యూటీ ఈవో ఎం.రత్నరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ డిప్యూటీ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాల మేరకు కబేళాలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పేరెంట్స్ మీటింగ్ జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ హఫీజ్ పాల్గొని మాట్లాడుతూ ఎంఎల్‌ఎ సుజనా చౌదరి కళాశాల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థుల తల్లితండ్రులకు వివరించారు. అర్ధ సంవత్సర పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు. 'సుజనా విధ్యాన్నాపూర్ణ పథకం' ద్వారా విద్యార్థులకు పౌష్టిక ఆహారం సుజనా ఫౌండేషన్ ద్వారా రెండు నెలలుగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ హఫీజ్ ఖాన్, కాలేజీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడి

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం వేమిరెడ్డిపల్లి తండాలో సారా కాసేందుకు సిద్ధంగా ఉన్న 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జె.శ్రీనివాసరావు తెలిపారు. విస్సన్నపేట పరిధిలోని రాజీవ్‌నగర్ తెలికలకుంట చెరువు వద్ద తాతకుంట్లకు చెందిన వ్యక్తికి సంబంధించిన బట్టి సామాను బెల్లం ఊటగా భావింపబడుతున్న 600 లీటర్ల ఊట ధ్వంసం మొత్తం 1000 లీటర్ల బెల్లం ఊట, 6 డ్రమ్ములు రెండు బట్టీ సామాన్లు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రమాద కారియైన నాటుసారా తయారీ అమ్మకం రవాణా, కొనటం చట్టరీత్యా నేరం అని ఈ కేసుల్లో జైలుకు రిమాండ్ పంపటం తప్ప స్టేషన్ బెయిల్‌కు అవకాశం లేదని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రమాద కరమైన సారా కేసుల్లో అలవాటు పడ్డ వారి మీద పీడీ యాక్ట్ పెట్టి 2 నుండి 3 సంవత్సరాలు జైలుకి పంపనున్నట్లు తెలిపారు.

పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : వ్యవసాయ శాఖ మండల అధికారి పి.పద్మ సోమవారం తిరువూరు పట్టణంలోని పలు పురుగు మందుల దుకాణాల్లో సాధారణ తనిఖీ చేశారు. బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు, స్టాకు బోర్డు తనిఖీ చేశారు. నాణ్యత లోపించిన ఎరువులు, పురుగుమందులు రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దుకాణం యజమానులను ఆమె హెచ్చరించారు. ఎరువుల ఈ -పోస్ స్టాక్, ఫిజికల్ స్టాక్ తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్‌లో భాగంగా ఎరువులు నాణ్యత పరీక్షల నిమిత్తం శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి.పద్మ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నష్టం ఒకరికి... పరిహారం మరొకరికి..

- వరద నష్టపరిహారం పంపిణీలో అక్రమాలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గత ఏడాది సెప్టెంబర్ నెలలో కురిసిన అకాల వర్షానికి కృష్ణా నదికి భారీగా వరదలు రావడంతో మండలంలోని లంక గ్రామాలైన రొయ్యూరు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు, వల్లూరు పాలెం, బద్రిరాజు పాలెం, పాములలంక, చాగంటిపాడు, కళ్ళంవారిపాలెం, దేవరపల్లి, ఐలూరు గ్రామాల పరిధిలోని అనేక పంట పొలాలు నీటి మునిగి వరద నష్టానికి గురయ్యాయి. ప్రభుత్వం రైతులకు నష్టపోయిన పంటకు పరిహారాన్ని రోజులలోనే అందించింది. అయితే అసలు తప్పిదం ఇక్కడే మొదలైంది. ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని ఆకాంక్షించి, వ్యవసాయ శాఖ అధికారులను నష్టపోయిన పంటల జాబితా నివేదికను 10 రోజులలో ఇవ్వాలంది. దీంతో వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు అక్రమాలకు తెరలేపారు. పంట నష్టపోయిన రైతులకు రాయాల్సిన పంట నష్టపరిహారం తమ కుటుంబాలలో తమ కింద పనిచేసే చిరుద్యోగుల కుటుంబాల్లోని సభ్యులకు రాసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ఆధీనంలో ఉండే ఎరువుల దుకాణాల యజమానులకు షాపులలో పనిచేసే సిబ్బందికి వారి వారి కుటుంబ సభ్యులకు కూడా పంట నష్టపరిహారాన్ని రాసుకున్నారు. ఆధార్ కార్డులలో బ్యాంక్ అకౌంటు సమాచారం ఉండటంతో అధికారులు తమకు అనుకూలమైన వారి ఆధార్ కార్డులు సంపాదించి వారి పేర్ల మీద పరిహారం నమోదు చేసి లక్షల్లో దండు కొన్నారని రైతులు చెబుతున్నారు. వ్యవసాయ అధికారి తన కింద పనిచేసే వి ఏ ఏ సిబ్బంది కుమ్మక్కై లక్షల్లో దోచుకున్నారని రైతులు చెబుతున్నారు. వంట నష్ట పరిహార జాబితాను రైతులు అడిగిన ఇవ్వకపోవడంపై అనుమానం వచ్చిన రైతులు ఆర్టిఏ యాక్ట్ ద్వారా జాబితాను సంపాదించి అందులో ఉన్న పేర్లను చూసి విస్మయం పొందారు. అసలు పంటను సాగు చేయని వ్యక్తుల పేర్ల మీద నష్టపరిహారం రావడంతో మండలంలో తీవ్ర చర్చ సాగుతోంది. ఉన్నతాధికారులు ఈ పంట నష్ట పరిహారం వ్యవహారంపై ఎంక్వయిరీ చేసి, రైతులకు అన్యాయం చేసిన అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పుదుచ్చేరి సిఎంకు నమస్కరిస్తున్న మంత్రి సవిత

పుదుచ్చేరి సిఎంకు సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి : పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం జాతీయ రహదారి-216 మీదుగా ప్రయాణం చేస్తూ కృష్ణాజిల్లా మోపిదేవిలోని ఎస్-విహార్ హెూటలులో భోజన విరామం కోసం ఆగిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని మంత్రి సవిత, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఎస్ - విహార్ హెూటల్ చైర్మన్ రాజులపాటి ప్రసాద్ దంపతులు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన నాయకులు గుడివాక శివరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా ఓటర్లు 15,40,356 మంది

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ 2025లో భాగంగా కృష్ణాజిల్లాలో 15 లక్షల 40 వేల 356 మంది ఓటర్లు నమోదయి ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. మొత్తం 15,40,356 మంది ఓటర్లలో 7,46,385 మంది పురుషులు, 7, 93,916 మంది స్త్రీలు, 55 మంది థర్డ్ జెండర్ ఉన్నారన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నుండి అర్హత కలిగి ఇంకను ఓటరుగా నమోదు కాని వారు ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బిసి హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-మోపిదేవి : బీసీ హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. కృష్ణా జిల్లా మోపిదేవి బీసీ బాలురు హాస్టల్ లో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి మంత్రి సవిత సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల లకు ధీటుగా బీసీ హాస్టళ్లను అభివద్ధి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా బీసీ హాస్టళ్లలో చదువుకునే పేద పిల్లలకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,110 బీసీ హాస్టళ్లు ఉన్నాయన్నారు. వాటిలో తొలి విడతగా 104 బీసీ హాస్టళ్లలో రూ.2 కోట్ల వ్యయంతో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. మిగిలిన

హాస్టళ్లలోనూ విడతల వారీగా ఈ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్ లో మంత్రి సవిత, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం నాణ్యతపై వారు సంతప్తి వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అంగనవాడీలను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆలిండియా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ 34 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద (ఏఐ ఏ డబ్ల్యు ఎఫ్ ఆల్ ఇండియా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్) జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు నిర్ణయించాలని, రిటైర్ అయిన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి కనీస పెన్షన్ 10 వేలు నిర్ణయించాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఐసిడిఎస్ కోసం బడ్జెట్ ని పెంచాలని, ఐసిడిఎస్ ను ప్రైవేటీకరణను విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సిఐటియు కృష్ణా జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటిని అమలు చేయాలని, అంగన్వాడీల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, మచిలీపట్నం ప్రాజెక్టు అధ్యక్షురాలు టి సుజాత, ప్రాజెక్టు నాయకురాలు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి సంక్రాంతి సంబరాలు

మాట్లాడుతున్న స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 9,10తేదీలలో ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 9, 10వ తేదీలలో క్రీడలతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముగ్గుల పోటీల నుండి గంగిరెద్దుల ప్రదర్శన, వంటల పోటీలు, కబడ్డీ, స్లో సైక్లింగ్, కర్రసాము ప్రదర్శలతో వివిధ పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : శ్మశానానికి వెళ్లే రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామపంచాయతీ సచివాలయ కార్యదర్శి ఏమ్ ఎస్ మూర్తికి కి గ్రామస్తులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. మొవ్వ మండలం కోసూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కోసూరు భీమానది ఛానల్ వంతెన నుండి స్మశానానికి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమై చుట్టూ ముళ్ళ కంచెలతో నిండి నడవటానికి నరకంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన వ్యక్తిని ధహన సంస్కారాలు తీసుకుని వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పెనుమాక కామేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, కుంపటి విజయభాస్కర్, ఆవుల వీరయ్య, ఎస్ శివ కొండలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టి, విద్యార్థులకు మహిళలకు రక్షణ కల్పించాలని విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా 50వ మహాసభ సందర్భంగా సోమవారం మచిలీపట్నం రేవతి సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు 500 మంది విద్యార్థును లు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోనేరు సెంటర్లో భారీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీ హాస్టల్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కృష్ణా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులపై గత కొన్ని రోజులుగా అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని విద్యార్థులకు మహిళలకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కల్పించే ప్రభుత్వం అని చెప్పుకొచ్చే ప్రభుత్వ పెద్దలు దాన్ని ఆచరణలో తీసుకురావాలన్నారు. తల్లికి వందనం ఈ సంవత్సరం నుంచి ప్రారంభించి ఇవ్వాలని, లేనిపక్షంలో రాష్ట్ర, వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు ప్రేమ్,ఎస్.సమరం, జిల్లా కమిటీ సభ్యులు సమీర్ సలీం, కీర్తి, నాగేంద్ర,మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు ప్రదీప్, అక్షయ్, జయకర్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చదరంగం పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం పురుషుల జట్టు అర్హత సాధించింది. చెన్నై లోని వెల్ టెక్ డీమ్డ్ యూనివర్సిటీ లో జరిగే చదరంగం పోటీలకు ఎంపికైన జట్టు సభ్యులను రెక్టర్ ఆచార్య ఎంవి బసవే స్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పి గోపి పాల్గొన్నారు.

అభివృద్ధే దిశగా ముందడుగు

కనక మహా లక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అన్ని రంగాల వారి అభివద్ధి ధ్యేయంగా తమ బ్యాంక్ ముందుకు నడుస్తుందని కనక మహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కామారెడ్డి రాంబాబు అన్నారు. బ్యాంక్ ఖాతాదారుల సమావేశం సోమవారం మంగళగిరి బ్యాంక్ శాఖలో జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్యాంక్ స్థాపించి 25 ఏళ్ల పూర్తిచేసుకుని వివిధ జిల్లాల్లో ఇప్పటివరకు 33 శాఖలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ 1600 కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సేవలను ప్రారంభించి ఖాతాదారులకు దగ్గర అవుతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ముఖ్య నిర్వహణాధికారి శ్యామ్ కిషోర్, రీజనల్ మేనేజర్ జాస్తి మురళీ, మంగళగిరి శాఖ మేనేజర్ మమత పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి కారకులను శిక్షించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

విజయవాడ : ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు గల కారణమైన పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రసన్నకుమార్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడలోని పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ ఒత్తిడి భరించలేక ఇంజినీరింగ్ 4వ సంవత్సరం చదువుతున్న బి.కళ్యాణ్ ఆత్మహత్య చేసుకుని శనివారం మృతిచెందాడని, విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల విషయంలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడి ఒత్తిడి చేయడం వల్లనే కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్నాడని తోటి విద్యార్థులు చెబుతున్నా పోలీసులు అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, విద్యార్థులందరితో ఇదే రకంగా మేనేజ్ మెంట్ వ్యవహరిస్తుందని అన్నారు. కళాశాల డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి బాలకృష్ణ విద్యార్థిపై అందరి ముందు చేయి చేసుకోవడం, దూషించడంతో మనోవేదనకు లోనయినట్లు తెలిపారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కుటుంబానికి రూ.50లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. కుటుంబంలో విద్యార్థి కళ్యాణ్ అన్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసి అన్ని విధాలా ఆదుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్, నాయకులు, కుమార స్వామి, మాధవ్, విద్యార్థి స్నేహితులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

ఉరుసు మహోత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జనవరి 9, 10,11 తేదీలలో కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలకు అధికారుల సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా తెలిపారు. ఉరుసు మహోత్సవ ప్రారంభ సన్నాహాల్లో భాగంగా విలేకరుల సమావేశం దర్గాలో ఏర్పాటు చేశారు. ఇందులో ఉరుసు మహోత్సవానికి వచ్చే వృద్ధులు, వికలాంగులు, మహిళలకు, పిల్లలకు ఇరుకుగా ఉన్న బ్రిడ్జి అసౌకర్యంగా ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చొరవతో విటిపిఎస్ అధికారులతో మాట్లాడి కాలినడక దారి ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తెలిపారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు మాట్లాడుతూ అందరి విజ్ఞప్తి మేరకు కాలినడకన దారి ఏర్పాటు చేశామని, ఉరుసు మహోత్సవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎస్‌ఐ రమణ మూర్తి, ఉరుసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రహదారులపై గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో 90 సి.సి.రోడ్ల గుంతలను గుర్తించి పూడ్చినట్లు నందిగామ మున్సిపల్ కమిషనర్ ఐవి రమణ బాబు పేర్కొన్నారు. బి.టి.రోడ్లకు సంభంధించిన గుంతలను పూడ్చివేసే కార్యక్రమం గాంధీ సెంటర్ నుండి ప్రారంభించారు. ప్రధాన రహదారులు పూర్తయిన వెంటనే పట్టణంలో అంతర్గత రహదారుల రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 7 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక తయారుచేశామని తెలిపారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న గుంతలను పూడ్చే సమయంలో కొంతమేర ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని వాటిని పోలీసు సిబ్బంది సహాయంతో ఈ పనులు చేయిస్తున్నామని తెలిపారు.

పాత నేరస్తులకు పోలీసుల కౌన్సెలింగ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట, చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని చెడు నడత కలిగిన పాత నేరస్తులకు జగ్గయ్యపేట, చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి నేరాలకు పాల్పడవద్దని, రానున్న సంక్రాంతి పండుగలో ఎటువంటి అల్లర్లు సృష్టించవద్దని మర్యాదగా మెలగాలని అన్నారు.

సిమెంటు రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులను టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజల కోసం ఈ రోడ్డు ఉపయోగపడుతుందని, రోడ్డు నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌలభ్యం కలుగుడమే కాకుండా, అభివృద్ధి దిశగా రెడ్డిగూడెం యాదవ బజార్‌లో కీలక ముందడుగు పడిందని అన్నారు. భవిష్యత్తు అభివృద్ధికి రోడ్డు శుభప్రదమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత విజయవాడ పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడిమర్రి కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ చాట్ల చంద్రా తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ రెన్యువల్ స్కాలర్‌షిప్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. 120 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున రూ.30 లక్షల చెక్కులను అందజేశారు. ఇప్పటివరకు నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా 87.50 లక్షల రూపాయలు, ఎల్‌బిఆర్‌సిఇ మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ లకిరెడ్డి అనిమిరెడ్డి చేతుల మీదుగా 27.20 లక్షలు, ఎల్‌బిఆర్‌సిఇ చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ద్వారా మెరిట్ విద్యార్థులకు రూ.6.20 లక్షలు స్కాలర్‌షిప్ రూపంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్, ఎల్‌బిఆర్‌సిఇ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్‌క్లబ్ పూర్వపు డిస్ట్రిక్ గవర్నర్ పుట్టగుంట సతీష్ కుమార్, కుడుముల అనిల్ కుమార్ రెడ్డి, కామినేని అచ్యుత బాబు, సూరపనేని వెంకటరత్నం, జి శ్రీనివాస్ రెడ్డి, ఓకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ టీవీ డేస్ ప్రకటించిన సామ్‌సంగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, నూతన సంవత్సరం, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ 'బిగ్ టీవీ డేస్' ఆఫర్‌ను తీసుకువచ్చిందని సంస్థ ఇంచార్జి ఎం.ప్రదీప్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. క్యూఎల్‌ఇడి 8కె, ఒఎల్‌ఇడి, 4కె యుహెచ్‌డి టీవీ మోడల్‌లతో సహా దాని ప్రీమియం బిగ్-స్క్రీన్ టీవీలపై ఆకర్షణీయమైన డీల్‌లను అందిస్తోందన్నారు. ఈ ఆఫర్ జనవరి 3 నుండి జనవరి 31 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వినియోగదారులు రూ.2,04,990 విలువైన ఉచిత సామ్‌సంగ్ టివిలు, ఎంపిక చేసిన కొనుగోళ్లతో గరిష్టంగా రూ.99,990 విలువైన సౌండ్‌బార్‌లతో సహా అద్భుతమైన ఆఫర్‌ల నుండి ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. కస్టమర్‌లు గరిష్టంగా 20 శాతం క్యాష్‌బ్యాక్, జీరో డౌన్ పేమెంట్, గరిష్టంగా 30 నెలల కాలవ్యవధితో ఇఎంఐ అవకాశాలను కూడా పొందొచ్చని తెలిపారు.

బ్రెయిలీకి నివాళులు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రముఖ శాస్త్రవేత్త లూయి బ్రెయిలీ వర్ధంతిని మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి పూలు వేసి నివాళులర్పించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎంఎల్ఎ కొలికపూడి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ప్రజా సంక్షేమమే లక్ష్యమని తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన ఏ.కొం డూరు మండ లంలోని రామచంద్ర పురం పెద్ద తండా, మాన్సింగ్ తండా, దీప్లా నగర్ తండా, మాధవరం రేపూడి తండా జానల్లగడ్డ గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారించిందని ఇప్పటికే రహదారుల నిర్మాణంతో పాటు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని ఆయన చెప్పారు. ఏ.కొండూరు మండల ప్రజానీకాన్ని ముఖ్యంగా గిరిజనులను కిడ్నీ వ్యాధులు పట్టిపీడిస్తున్నాయని కిడ్నీ వ్యాధుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లతో కృష్ణా జలాలను పైపులైన్ ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి అందేలా చర్యల్లో భాగంగా పైపులైన్ పనులు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు జూన్ నెలాఖరు కల్ల పూర్తి చేయడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చిన్నరాట్నాల ఆర్డమ్యుసీ ఎఇ లక్ష్మి, ఎఒ షేక్ టిప్పు సుల్తాన్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి రోజా రాణి డిసి కమిటీ చైర్మన్ కె కోటేశ్వరరావు, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ వాసం మునియ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ డివిజన్‌లో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం నందిగామలో కోడి పందాలు నిషేధంపై కరపత్రాలు ఆవిష్కరించారు. ఆర్‌డిఒ బాలకృష్ణ మాట్లాడుతూ పందెంలో పాల్గొన్నా చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనల అమలుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు తిరుగుతున్నాయని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలో కోడి పందాలు జరక్కుండా తీసుకుంటున్న చర్యలపై నందిగామ రెవిన్యూ డివిజన్ వారి కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.. **తిరువూరు** : సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలు, ఇతర జూదాలను కచ్చితంగా అరికట్టాలని ఆర్‌డిఒ కె.మాధురి అధికారులను ఆదేశించారు. తిరువూరు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో కోడి పందాల నియంత్రణపై సమన్వయ కమిటీ సమావేశం సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కోడిపందాల నియంత్రణకు జాయింట్ యాక్షన్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోడి పందాలు జరిగే ప్రాంతాలను ముందుగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఎవరైనా పందేల నిర్వహణకు సిద్ధమైన, పాల్పడినా బైండోవర్ కేసులు నమోదు చేసి రూ.ఐదు లక్షల వరకు జరిమానా విధించాలని సిఐ గిరిబాబును ఆదేశించారు. నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలు పశు వైద్యులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజక వర్గంలోని భవానీపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ ఎసిపి దుర్గారావు సోమవారం వాహన దారులకు అవగాహన కల్పించారు. భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధి వాటర్ వర్క్స్ దగ్గర ఏసిపి దుర్గారావు ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ హెల్మెట్ లేని వారికి చలానాలు విధిస్తూ హెల్మెట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భవానీపురం స్టేషన్ ఎస్‌ఐలు ఆనంద్ కుమార్, రవితేజ, అనూష, వారి సిబ్బందితో కలిసి చలానాలు విధించడమే కాకుండా, పక్కనే ఫుట్‌పాత్‌పై హెల్మెట్లు అమ్ముతుంటే, ఆ హెల్మెట్లను తెప్పించి వెంటనే పెట్టుకోవాలని, హెల్మెట్ లేకపోతే ప్రమాదాలు జరుగుతాయని దీనివల్ల మీ కుటుంబాలు రోడ్డున పడతాయని ఎస్‌ఐ ఆనందబాబు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఉద్యోగం పేరుతో మోసం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి గ్రామానికి చెందిన వికలాంగురాలు ఏసుపోగు జగనమ్మ అనే మహిళ వద్ద గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసిన విజయవాడకు చెందిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో 20 రోజుల క్రితం స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చారు. అయినా ఫలితం లేకపోవడం వల్ల, జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సూచన మేరకు సోమవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో గల జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జనసేన పార్టీ లీగల్ సెల్ వారు ఎన్‌టిఆర్ పోలీస్ కమిషనర్ ఫోన్‌లో సంప్రదించగా వెంటనే స్పందించిన కమిషనర్ వారిని విజయవాడలోని కార్యాలయంలో కలవాలని సూచన చేశారు.

దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం దేవదాయ శాఖ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం, పుట్రేల గ్రామం కార్యనిర్వహణాధికారి వి.డి.డి.ప్రసాద్ పర్యవేక్షణలో, దేవస్థాన వంశపారం పర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరాదత్తు తరుపున వారి ప్రతినిధి రామ్ ప్రసాద్ సమక్షంలో సోమవారం ఉదయం 11 గంటల నుండి దేవస్థాన ప్రాంగణంలో (1) కూల్ డ్రింక్స్, పటాలు, బొమ్మలు అమ్ముకొను లైసెన్సుకు స్వాధీన పరిచిన రోజు నుండి 1 సంవత్సర కాల పరిమితికి నడుపుకొనేందుకు సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో వేదాద్రి గ్రామానికి చెందిన వి.శ్రీనువాసరావు రూ.13,90,000లకు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. దేవస్థానానికి కూరగాయలు సరఫరా చేసేందుకు ఒక్కరు మాత్రమే సీల్డు టెండరు దాఖలు చేసినందున సదరు కూరగాయలు సరఫరా లైసెన్సుకు టెండర్లు వాయిదా వేసినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

జెవివి డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక సమావేశం డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో సోమవారం జెవివి కొండపల్లి అధ్యక్షులు ఎస్.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెవివి కొండపల్లి శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు పాల్గొన్నారు. జెవివి రాష్ట్ర కమిటీచే ముద్రించబడిన జన విజ్ఞాన వేదిక 2025 కేలండర్, డైరీ ఆవిష్కరణ నిర్వహించారు. జెవివి కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్‌కె సర్దార్ సాహెబ్ కోశాధికారి చేతన్ మురళీ సహాయ కార్యదర్శి బి.డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

వలంటీర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల హామీ రూ.10 వేల జీతం అమలు చేయాలని ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా ఇంటి వద్దకే చేరవేయాలనే లక్ష్యంతో.. 2019 జూన్ లో అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని మల్లాది విష్ణు అన్నారు. ఇందు కోసం పంచాయతీ రాజ్ శాఖ జూన్ కూటమి 7 నెలల పాలనా వైఫల్యం. వలంటీర్ల వ్యవస్థను నిండా ముంచిందని నిప్పులు చెరిగారు.

కల్లుగీత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తాడిచెట్టుపై నుండి పడి కల్లుగీత కార్మికుడు మృతి చెందిన సంఘటన చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన పగిడిపత్తి పెద్ద చలమయ్య (52) ఆదివారం సాయంత్రం కల్లు గీసేందుకు గ్రామ సమీపంలోని తాటిచెట్టు ఎక్కాడు. మోకు తెగటంతో కిందపడి తలకు బలమైన గాయమైఅక్కడిక్కడే మృతిచెందాడు. సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన వారికి చలమయ్య మృతదేహం కనపడటంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య వెంకమ్మ ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సబ్ కమిటీ ఏర్పాటు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో నైపుణ్య అభివద్ధి కార్యక్రమాలు ముమ్మరం చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సంబంధిత అధికారులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా నైపుణ్య అభివద్ధి కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి స్కిల్ డెవలప్మెంట్ పై కొన్ని ఆదేశాలు ఇచ్చారని, వాటి అమలులో భాగంగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఐటిఐ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, ఏపీ పారిశ్రామిక మౌలిక వసతులు అభివద్ధి కార్పొరేషన్ జోనల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తదితరులతో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ ప్రభుత్వ పాలిటెక్నిక్ తదితర విద్య సంస్థల్లో విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతోపాటు అడ్వాన్స్ కోర్సులు మీద తగిన అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ లో ఏపి బ్రాంచీలలో ఏ ఏ అంశాలపై వీక్లీ శిక్షణా తరగతులు నిర్వహించేది షెడ్యూల్ రూపొందించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి నరేష్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి మధు, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రిన్సిపాల్ ఎల్ గౌరీ మణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు, సీడాప్ అధికారి సుమలత జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

చోరగుడిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతుల సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పమిడిముక్కల తాసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని చోరగుడి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసంబంధ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవచ్చున్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వేకు సంబంధించి ఆరు అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, టిడిపి నాయకులు కందిమల్ల సుబ్రహ్మణ్యం, రైతులు, పాల్గొన్నారు

గిరిజన ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నిమ్మగడ్డలో ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో గిరిజన ఆత్మీయ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్య సంఘం అధ్యక్షులు దేవరకొండ నాగ లక్ష్మయ్య మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు.. ఆర్థికంగా వెనకబడిన వారికి, అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు అంత్యక్రియలకు సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్టీఎఫ్) కష్ణాజిల్లా అధ్యక్షులు కుంభా లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ వసంత్, జిల్లా లీగల్ అడ్వైజర్ దేవరకొండ వెంకటేశ్వరరావు మరియు ఏకలవ్య సంఘం నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, గరికే వేణు, కట్ట ప్రసాదు, సాంబశివరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

విలువలు, ఆదర్శప్రాయమైన విద్య అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విలువలతో కూడిన ఆదర్శప్రాయమైన విద్య నేటి సమాజంలో ఎంతో అవసరమని న్యాయవాది, అధ్యాపకుడు ఎండీ రియాజ్ అన్నారు. ఆకునూరు ప్రభుత్వఉన్నత పాఠశాల లో సోమవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వవి కాసం, పర్సనాలిటి డెవలప్మెంట్పై అవగాన సదస్సునిర్వహించారు. ఈకార్యక్రమంలో రియాజ్ పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. విద్యతోపా టు అవసరమైన స్కిల్స్ నేర్చుకోవటంలో ప్రతివిద్యార్థి శ్రద్ధ వహించాలన్నారు. ఆదర్శ వంతమైన వ్యక్తులను ప్రేరణగా తీసుకుని జీవిత ఆశయాన్ని ఏర్పటుచేసుకోవాలని మ రో అతిథి వైవీ రావు సూచించారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు కొలసా ని రవికుమార్ సంస్థ

చేపట్టిన సేవాకార్యక్రమాలు వివరించి విద్యార్థులు సేవాగుణం అలవరుచుకోవాలన్నారు. విద్యార్థి దశనుంచి పరిశుభ్రత, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చేవూరి యోగా గురువు రవి సుధాకర్ అన్నారు. మహంకాళి పవన్ ఫణి కుమార్ త దితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల్లో భాగంగా సోమవారం క్రికెట్ పోటీలను జగ్గయ్యపేట ఎస్ఐ 2 బి.ఇ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 40 సంవత్సరాలుగా గ్రామస్థాయి ఆటల పోటీలు నిర్వహించటం అభినందదాయకమని, ఈ ఆటల వలన యువత కోడిపందాలు, జూదం, పేకాట వంటి వాటి వైపుకు వెళ్లకుండా ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఇటువంటి క్రీడలు నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండటానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆటలు

ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, కాకనబోయిన లింగారావు, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా కృష్ణ, కోటా రవికుమార్, చల్ల శ్రీనివాసరావు, ఎస్.రామనాదం, కాకనబోయిన వెంకటేశ్వరరావు, జె.వెంకటరావు, షేక్ మేరా సాహెబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు.. వాహనదారుల ఇక్కట్లు

గుంతలుగా ఉన్న రహదారి

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని బిబి గూడెం నుండి కొండ పావులూరు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. బిబి గూడెం శ్మశాన వాటిక వద్ద నుంచి బైపాస్ వరకు పొలాల మధ్య ఉన్న ఈ రహదారి గోతులు పడింది. గోతుల్లో నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే రోడ్డు అడుగడుగునా గుంతలు పడి నడవటానికి కూడా వీలు లేకుండా ఉంది. ప్రధాన రహదారి జిల్లా పరిషత్ పరిధిలో ఉంది. రోడ్డు దాదాపు 2 కిలోమీటర్ల మేర ఉంది. గ్రామంలోనే దాదాపు కిలోమీటర్ మేర రోడ్డు విస్తరించి ఉంది. కొండపావులూరు నుంచి బీబీ గూడెంకు ప్రతి రోజూ లారీలు, ఆటోలు దాదాపు 170 వరకు తిరుగు తున్నాయి. రైతులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు నిత్యం రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది.

వాహనదారుల ఆందోళన

బీబీగూడెం, కొండపావులూరు, పురుషోత్త పట్నం రహదారి అధ్వానంగా ఉంది. పెద్ద గోతులు పడ్డాయి. పూర్తిగా ధ్వంసమైంది. రహదారిపై తారు మాయమై, మట్టి రోడ్డుగా మారి గుంతలు దర్శనమిస్తున్నాయి. రోడ్డు పైకి వర్షంనీరు చేరుతుంది. వర్షం చిను కుపడితే రోడ్డు పైనే మురుగునీరు పారుతోంది. రోడ్డు గుంతల మయంగా అధ్వానంగా మారటం తో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామం మలుపు వద్ద గుంతలు తప్పించపోయి వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. అసలే రోడ్డుపై గుంతలు ఉండగా దీనికి తోడు ఎగుడుది గుడుగా స్పీడ్ బ్రేకర్లు ఉండటంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ప్రధాన రహదారిని వెంటనే నిర్మించి ప్రమాదాలు నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

సిపిఎం నాయకులు కంచర్ల మద్ది రామయ్య

రైతులకు,ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ రోడ్డు పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి. రోడ్డు పూర్తిగా దెబ్బతింది. జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజల సమస్యలు గుర్తించి గతంలో మరమ్మతులు చేయించారు. రోడ్డు గుంతలు పడి సమస్యగా మారినందున వెంటనే కొత్త రోడ్డు వేయాలి.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు : ఆర్డిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బీఎస్ హెలా షారోన్ అన్నారు. కోడిపందేల నియంత్రణ పై రెవెన్యూ డివిజన్ పరిధి మండల స్థాయి అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామాలలో కోడి పందేలు, పేకాట వంటివి జరుగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, కూడళ్లలో హెచ్చరికలు చేస్తూ బ్యానర్లు ఏర్పాటుచేయాలన్నారు.

గోకవరపును సత్కరిస్తున్న దృశ్యం

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి, చిరువ్యాపారుల సమస్యలు, పేద విద్యార్థుల విద్యకు ఆర్యవైశ్య కార్పోరేషన్ ద్వారా నిధులు తీసుకువచ్చి ఆదుకుంటామని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ అన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులో ఆర్యవైశ్య సంఘాలు, ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల నాయకులు తిరివీధి సుబ్బారావు, బెజవాడ బజేశ్వరరావు, కృష్ణప్రసాద్, కొల్లి పవన్, శ్రీనివాస్, సుబ్బారావులు మాట్లాడారు.

13 నుంచి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పెనమకూరు భారత యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఈనెల 13, 14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత పేకాట, కోడి పందాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామనిభారత యువజన సంఘం మరీదు యెహన్ తెలిపారు. జనవరి 13 న చిన్నారులకు పరుగుపందెం, మ్యూజికల్ చైర్స్, సైకిల్ స్లో, మొకులాగుడు, సీనియర్స్ షటిల్స్ (తొట్లవల్లురు, ఉయ్యూరు, పమిడీముక్కల మండలాలు), జనవరి 14 న మహిళలకు మరీదు వారి మహిశమ్మ దేవాలయం వద్ద ముగ్గులు పోటీలు, జనవరి 14 న బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. షటిల్ టీం నమోదు కోసం 9948056094, 97038 93819 నెంబర్లను సంప్రదించాలన్నారు.

శ్రీకాకుళేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 3,63,314

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీకాకులేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం మచిలీపట్నం దేవదాయ శాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. ఆలయ కార్యనిర్వ హణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించగా 15 నెలల కాలానికి రూ.3,63,314 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలియజేశారు. ఆలయ సిబ్బందితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

విచిత్ర వేషధారణలో విద్యార్థులు

పుస్తక మహోత్సవంలో నేటి కార్యక్రమాలు

సాయంత్రం 6 గంటలకు : నాజర్ శతజయంతి సభ, ముఖ్యఅతిథి కె.శ్రీనివాస్, పూర్వ సంపాదకులు, ఆంధ్రజ్యోతి

అధ్యక్షులు : ఖాదర్ మెయుద్దిన్, నాజర్ కుమారుడు బాపూజీ ఈ సభలో పాల్గొంటారు

సాయంత్రం 7 గంటలకు : ప్రజాశక్తి బుక్ హౌస్ వారి 'భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు' పుస్తకావిష్కరణ సభ ఉపన్యాసకులు - ఎం.ఎ.బేబీ, (కేరళ రాష్ట్ర విద్యాశాఖామంత్రి)

రతన్ టాటా ప్రతిభా వేదికపై : సాయంత్రం 5 గంటల నుండి 7.30 గంటల వరకు, పుస్తక సమీక్ష (ఇచ్చిన పుస్తకం చదివి సమీక్ష చేయాలి)

పుస్తకాలు చదవండి... విజ్ఞానాన్ని పెంచుకోండి

విజయవాడలో పుస్తక ప్రియుల పాదయాత్ర - పుస్తక పఠనంతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం : కందుల దుర్గేష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పుస్తక పఠనంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో విజయవాడలో సోమవారం నిర్వహించిన పుస్తక ప్రియుల పాదయాత్ర ఉత్సాహభరితంగా జరిగింది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహిస్తారు. సోమవారం జరిగిన పుస్తక ప్రియుల పాదయాత్ర మొఘల్‌రాజపురంలోని సిద్ధార్థ కళాశాల వద్ద నుండి ప్రారంభమై ఎం. జి.రోడ్డు మీదుగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని పుస్తక మహోత్సవం వరకు సగింది. తొలుత పాదయాత్రను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు, ఆంధ్ర జ్యోతి మాజీ ఎడిటర్ శ్రీనివాస్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.లక్ష్మయ్య, మనోహర్ నాయుడు, సొసైటీ సభ్యులు బి.బాబ్జీ, గోళ్ల నారాయణ, నగర ప్రముఖులు గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న విద్యార్థులు పుస్తకాలు చదవండి... విజ్ఞానాన్ని పెంచుకోండి అంటూ ప్ల కార్డులు పట్టుకుని ప్రదర్శనలో పాల్గొన్నారు.

సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం దోహదం
మంత్రి కందుల దుర్గేష్

35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా సోమవారం నిర్వహించిన పుస్తక ప్రియుల పాదయాత్ర ముగింపు సభ రామోజీరావు సాహిత్యవేదికపై నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనాన్ని మించి మార్గం లేదన్నారు. ఒక విషయం మీద సమగ్ర అవగాహన ఏర్పరుచుకొనేందుకు పుస్తకాన్ని మించిన సాధనం లేదన్నారు. జీవితంలోనూ, సమాజంలోనూ సమస్యలకు చక్కటి పరిష్కారాల సాధన పుస్తకాలు చదివిన వ్యక్తులకు మాత్రమే సాధ్యమని వివరించారు. డిజిటల్ యుగంలో పుస్తకాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విజ్ఞానాన్ని సమకూర్చుకోవడం అనివార్యమూ, అవసరమే కానీ, దాని కారణంగా పుస్తకాలు చదివే అలవాటు మానుకోకూడదని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. తనకున్న భాషా పటిమ, ఆలోచనా సామర్థ్యం చిన్నతనంలో పుస్తకాలు చదవడం వల్లనే సాధ్యమైందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు మంచి పుస్తకాలను ఎంపిక చేసుకోవడం నేర్చుకోవాలని సూచించారు. అప్పుడే వారి ముందు యుగం దూతలుగా మారతారని చెప్పారు. మంచి పుస్తకాలను సమాజంలోని వారంతా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు, కళాశాల యువతకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి పుస్తక మహోత్సవం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ముద్రించిన పుస్తకానికి కాలం చెల్లిందనేది అవాస్తవమని అభిప్రాయపడ్డారు. రోజూ చదువుతూ ఉంటేనే చుట్టూ ఉన్న సమాజాన్ని అర్థం చేసుకుని తగిన విధంగా మనల్ని మనం అభివృద్ధి చేసేందుకు సాధ్యమవుతుందని చెప్పారు. ఇలాంటి పుస్తక మహోత్సవాలు అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత పెనుగొండ లక్ష్మీనారాయణ, సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఐద్వా నాయకురాలు డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఆంధ్ర జ్యోతి మాజీ ఎడిటర్ శ్రీనివాస్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

సిద్ధార్థ కళాశాల వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్ర

నగరంలో అలెన్ కోట నూతన క్యాంపస్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :

ప్రముఖ విద్యా సంస్థ అలెన్ కోట విజయవాడలో నూతన క్యాంపస్ ప్రారంభిస్తున్నట్లు సంస్థ సౌత్ ఇండియా జోనల్ హెడ్ మహేష్ తెలిపారు. నగరంలోని హోటల్ నోవాటెల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. జి.పి.రెడ్డి గ్రూప్ విద్యా సంస్థల్లో భాగమైన సంకల్ప విద్యా సంస్థతో కలిసి తాము నూతన విద్యా సంస్థ ప్రారంభించినట్లు తెలిపారు. అలెన్ కోట సంస్థ 36 సమాత్స రాలుగా విద్యా రంగంలో అపార మైన అనుభవం కలిగి ఉంద న్నారు. ఇప్పటివరకు 30 లక్షల మంది విద్యార్థులు అలెన్ సంస్థ నుండి చదువుకుని దేశ విదేశాలలో ఉత్తమ డాక్ట ర్లుగా, ఇంజనీర్లుగా, భావి భారత రథ సార థులుగా రానిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ హెడ్ సీతారం నండూరి, జీ. పి.రెడ్డి విద్యా సంస్థల చైర్మన్ జీ. పీ.రెడ్డి, శాస్త్ర డీన్ పి.రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న మహేష్

స్కూల్ గేమ్స్
అండర్ - 19 బాలికల

జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడుతున్న ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ రావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా అండర్-19 యూనిట్ ఆధ్వర్యంలో అండర్-19 బాలికల 68వ స్కూల్ గేమ్స్ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో దాదాపు 25 రాష్ట్ర జట్లు పాల్గొంటున్నాయి. ఫ్లడ్‌లైట్లతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కోర్టుల్లో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. పిబి సిద్ధార్థ కళాశాలలో ఐదు రోజుల పాటు జరిగే స్కూల్ గేమ్స్‌ను విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు ప్రారంభించారు. అంతకు ముందు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వివిధ పలు రాష్ట్రాల జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుపై సానుకూల ప్రభావం చూపేలా క్రీడలు, ఆటలు పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. జాతీయ వాలీబాల్ టోర్నమెంట్, ఇతర టోర్నమెంట్ల వంటి హై-ప్రొఫైల్ ఈవెంట్‌లను నిర్వహిస్తూనే, ప్రపంచ స్థాయి క్రీడా ప్రతిభను, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఈ విధానం వివిధ వ్యూహాలను నిర్దేశిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ, జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రూ.లక్ష నుంచి రూ.7 కోట్ల వరకు నగదు బహుమతులతో పాటు గణనీయమైన రివార్డులను ప్రతిపాదించే నూతన క్రీడా విధానాన్ని ఆమోదించినట్లు తెలిపారు. జూనియర్, సబ్-జూనియర్ అథ్లెట్ల కోసం కూడా ఈ విధానంలో ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నామని, ప్రతిభావంతుల విజయాలను గుర్తిస్తూ వేలల్లో బహుమతులు అందజేస్తామన్నారు. ఎస్‌జిఎఫ్‌ఎపి కార్యదర్శి జి.భానుమూర్తి రాజు, సహాయ కార్యదర్శి కెవి రాధాకృష్ణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ అబ్జర్వర్ ప్రదీప్ యాదవ్, విఎంసి 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ కృష్ణా జిల్లా అండర్ -19 కార్యదర్శి వి రవికాంత, కృష్ణా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి డి.దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

తొలి విజయాలు నమోదు చేసిన ఎపి, ఒడిశా, ఎంపి, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్

అండర్-19 బాలికల ఎస్‌జిఎఫ్‌ఐ జాతీయ వాలీబాల్ జాతీయ టోర్నమెంట్‌లో మొదటి రోజు, ఒడిశా, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, సిఐఎస్‌ఇ, సిబిఎస్‌ఇ, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో సహా ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ లీగ్ దశలో తమ మొదటి విజయాలను నమోదు చేసింది.

ఫలితాలు: మధ్యప్రదేశ్ 25-17, 25-20, 25-16తో చండీగఢ్‌పై, హిమాచల్ ప్రదేశ్ తెలంగాణపై 25-17, 21-25, 26-24, 25-22, ఒడిశా జార్ఖండ్‌పై 25-06, 25- 11, 25-09, సిఐఎస్‌ఇ 25-11, 25-13తో విద్యాభారతిపై విజయం సాధించింది. 25-9, ఆంధ్రప్రదేశ్ ఉత్తరాఖండ్‌పై, 25-15, 25-15, 25-15తో, సిబిఎస్‌ఇ 3-2తో పంజాబ్‌పై, ఉత్తరప్రదేశ్ 3-0తో రాజస్థాన్‌పై, కర్ణాటక బీహార్ (వాకోవర్)పై గెలుపొందాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.